ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 18.12.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , ఒమన్ దేశాధినేత సుల్తాన్ హైతం బిన్ తారిక్ సమక్షంలో రెండు దేశాలు కీలక ఒప్పందాలు కుదుర్చుకోనున్నాయి.

2. వికసిత్ భారత్ – రోజ్గార్ అజీవిక మిషన్ (గ్రామీణ) బిల్లు 2025 పై నిన్న లోక్ సభలో జరిగిన చర్చకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు సమాధానమిస్తారు.

3. సాంప్రదాయ వైద్యంలో దేశానికి సుదీర్ఘ అనుభవం ఉందని కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాపరావు జాదవ్ అన్నారు.

4. భారత్ - దక్షిణాఫ్రికా జట్ల మధ్య నిన్న రాత్రి లక్నోలో జరగాల్సిన నాలుగవ T-20 మ్యాచ్ పొగమంచు కారణంగా రద్దయింది.

**PM OMAN**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడు దేశాల పర్యటనలో భాగంగా నిన్న ఒమన్ రాజధాని మస్కట్‌కు చేరుకున్నారు. మస్కట్ విమానాశ్రయంలో ఒమన్ ఉప ప్రధానమంత్రి సయ్యద్ షిహాబ్ బిన్ తారిక్ అల్ సైద్ నరేంద్రమోదీకి స్వాగతం పలికారు. ఇరు దేశాల మధ్య సహకారాన్ని పటిష్టం చేయడం , వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంపై ప్రధానమంత్రి చర్చలు జరిపారు. ఈరోజు ఇరు దేశాల సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంతో పాటు , ఒక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంటారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , ఒమన్ దేశాధినేత సుల్తాన్ హైతం బిన్ తారిక్

సమక్షంలో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ , ఒమన్ వాణిజ్య శాఖ మంత్రి ఖైస్ అల్ యూసెఫ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేస్తారు. ఈ సందర్భంగా ఒమన్, భారత్ తో శాశ్వత స్నేహం , చారిత్రక సంబంధాలు కలిగిన దేశమని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఈ పర్యటన కొత్త మార్గాలను అన్వేషించేందుకు , ఇరు దేశాల మధ్య భాగస్వామ్యానికి కొత్త ఊతమిచ్చేందుకు ఒక అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు.

NSD

**PRESIDENT:**

వార్షిక దక్షిణ భారత పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న సికింద్రాబాద్, బోలారంలో ఉన్న రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు. ఈనెల 22వ తేదీ వరకు, రాబోయే 6 రోజుల పాటు రాష్ట్రపతి కార్యాలయం రాష్ట్రపతి నిలయం నుండే పని చేస్తుంది. రాష్ట్రపతి ఎల్లుండి రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ప్రారంభి స్తారు. ఈనెల 20వ తేదీన గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీలు నిర్వహించే 'భారతదేశం శాశ్వత జ్ఞానం - శాంతి , ప్రగతికి మార్గాలు ' అనే సదస్సులో పాల్గొం టారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ప్రోటోకాల్ మంత్రి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె . రామకృష్ణారావు , డీజీపీ శివధర్ రెడ్డి హకీంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలికారు. సాయుధ దళాల ఉన్నతాధికారులతో పాటు పలువురు సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

NSD

**REV NT. LS-VB- G RAM G BILL**

వికసిత్ భారత్ – రోజ్గార్ అజీవిక మిషన్ (గ్రామీణ) బిల్లు 2025పై నిన్న లోక్ సభలో జరిగిన చర్చకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు సభలో సమాధానమిస్తారు. ఇరవై ఏళ్ల క్రితం అమల్లోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం –2005 స్థానంలో ఈ కొత్త చట్టాన్ని అమలు చేయనున్నారు. ఈ చట్టం ద్వారా ఉపాధి హామీ రోజులను ప్రభుత్వం 100 నుంచి 125 రోజులకు పెంచనుంది. వికసిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా ఒక గ్రామీణ అభివృద్ధి చట్రాన్ని ఏర్పాటు చేసే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

NSD

**SITHARAMAN- IEC**

గత దశాబ్దంలో దేశం ప్రతి రంగంలోనూ చెప్పుకోదగిన అభివృద్ధిని సాధించిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన భారత ఆర్థిక సదస్సులో ప్రసంగిస్తూ సీతారామన్... దేశ ఆర్థిక వ్యవస్థ బలపడిందని, శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం, కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కల్పించిందని పేర్కొన్నారు. సాధారణ పౌరులకు భారం కాని రీతిలో ప్రభుత్వం కనీస బీమాను కల్పించిందని అన్నారు.

BITE ... NIRMALA SITARAMAN

NSD

**JITENDRA- GEOSPATIAL TECH**

భౌగోళిక సాంకేతికత వికసిత్ భారత్ కు పునాది అని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. భౌగోళిక పర్యావరణ వ్యవస్థ బలోపేతంపై నిన్న న్యూఢిల్లీలో జరిగిన జాతీయ వర్క్ షాప్‌లో మంత్రి మాట్లాడుతూ... దేశంలో గత దశాబ్ద కాలంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భౌగోళిక పరివర్తనకు ఎంతో కృషి చేశారని అన్నారు. ఇది నిర్ణయాత్మక మార్పును ప్రతింబిస్తుందని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీలు , రోడ్డు, రైలు మౌలిక సదుపాయాలు , తదితర జాతీయ ప్రాధాన్యతలు విశ్వసనీయ , బలమైన భౌగోళిక డేటాపై ఆధారపడి ఉంటాయని అన్నారు. భౌగోళిక సమాచారం , సాంకేతికతలను వ్యూహాత్మకంగా వినియోగించుకోవడంలో ప్రభుత్వ నిబద్ధతను ఈ వర్క్ షాప్ పునరుద్ఘాటించిందని మంత్రి పేర్కొన్నారు.

NSD

**JADHAV- WHO GLOBAL SUMMIT**

ప్రపంచ ఆరోగ్య సంస్థ , భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండవ సాంప్రదాయ వైద్య శిఖరాగ్ర సదస్సు నిన్న న్యూఢిల్లీలోని భారత మండపంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఆయుష్ మంత్రి ప్రతాపరావు జాదవ్ మాట్లాడుతూ... సాంప్రదాయ వైద్యంలో దేశానికి సుదీర్ఘ అనుభవం ఉందని అన్నారు. పరిశోధన , నాణ్యతా ప్రమాణాలు, ప్రపంచ సహకారాన్ని పటిష్టం చేయవలసిన ఆవశ్యకతను వివరించారు. 2016లో ప్రారంభమైన ఈ సహకారం , ప్రపంచ స్థాయిలో సాంప్రదాయ వైద్య రంగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఒక కీలక మైలురాయిని సూచిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

బైట్ ... ప్రతాపరావు జాదవ్

NSD

**AYUSH SECRETARY- WHO SUMMIT**

కాగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ సభ్య దేశాల నుంచి సుమారు 25 మంది ఆరోగ్య మంత్రులు ఈ సదస్సులో పాల్గొంటున్నారని ఆయుష్ కార్యదర్శి వైద్య రాజేష్ కోటెచా తెలిపారు. ఈ సదస్సు ముగింపు సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారని చెప్పారు. సాంప్రదాయ వైద్యం ప్రపంచవ్యాప్త ప్రచారంలో భారత్ నాయకత్వ పాత్రను పోషిస్తుందన్నారు.

బైట్ ... రాజేష్ కోటెచా

NSD

**TELANGANA PANCHAYAT ELECTIONS:**

తెలంగాణలో జరిగిన చివరి, మూడో విడత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులు తమ విజయ పరంపరను కొనసాగించారు. నిన్న జరిగిన చివరి దశలో 85.77 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో 1 ,204 మంది సర్పంచులు , 25 వేల 551 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం 12 వేల 728 సర్పంచ్ పదవులకు , ఒక లక్ష 12 వేల 242 వార్డు సభ్యుల పదవులకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహించింది. ఈ నెలలో మూడు దశల్లో నిర్వహించిన ఎన్నికలలో మొత్తం 6 వేలకు పైగా కాంగ్రెస్ మద్దతుదారులు , 3 వేలకు పైగా బీఆర్ఎస్ మద్దతుదారులు, 600కు పైగా బీజేపీ మద్దతుదారులు , 15 వందలకు పైగా స్వతంత్ర అభ్యర్థులు సర్పంచ్ లుగా ఎన్నికయ్యారు. కాగా, కొత్తగా ఎన్నికైన సర్పంచుల అపాయింట్ డే ఈనెల 22 గా నిర్ధారణ అయింది. రాష్ట్ర వ్యాప్తంగా అదే రోజు పదవీ బాధ్యతలను కొత్త సర్పంచులు స్వీకరించనున్నారు.

-----MSL

**VP- GURU TEGH BAHADUR**

గురు తేజ్ బహదూర్ 350వ వర్ధంతి సందర్భంగా , నిన్న న్యూఢిల్లీలో జరిగిన సర్వమత సమ్మేళనంలో ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్యాగం , నైతికత, ధైర్యానికి గురు తేజ్ బహదూర్ సారస్వత చిహ్నమని ఉపరాష్ట్రపతి అభివర్ణించారు. ఆయన ఎల్లప్పుడూ న్యాయం వైపు

నిలబడి,  బాధితులను రక్షించారని పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి దేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... సంక్లిష్ట ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలను అందిస్తూ భారత్ ప్రపంచాన్ని నడిపిస్తోందని అన్నారు. దేశ నాగరికత జ్ఞానాన్ని ప్రతిబింబించే వసుధైవ కుటుంబకం అనే ఆదర్శాన్ని ప్రధానమంత్రి ప్రపంచానికి వినిపిస్తున్నారని C.P రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

NSD

**MEN'S CRICKET**

భారత్ - దక్షిణాఫ్రికా జట్ల మధ్య నిన్న రాత్రి లక్నోలోని ఏకానా స్టేడియంలో జరగాల్సిన నాలుగవ T-20 మ్యాచ్ దట్టమైన పొగమంచు కారణంగా రద్దయింది. అనేక పరిశీలనల అనంతరం అంపైర్లు మ్యాచ్ ను రద్దు చేయాలని నిర్ణయించారు. దీంతో భారత్ 2-1 సిరీస్ ఆధిక్యాన్ని నిలబెట్టుకుంది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని ఆతిథ్య జట్టు , సిరీస్‌ను కైవసం చేసుకుని దక్షిణాఫ్రికాపై 3-1 ఆధిక్యాన్ని సాధించాలని చూస్తోంది. కాగా ఐదవది , చివరి మ్యాచ్ రేపు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరగనుంది.

NSD

**JPC MEETING**

ఒకే దేశం ఒకే ఎన్నిక చట్టాలపై ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశం నిన్న న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ ఎంపీ P.P. చౌదరి అధ్యక్షత వహించారు. ఈ కమిటీ 129 వ రాజ్యాంగ (సవరణ) బిల్లు , 2024... కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు , 2024లను పరిశీలిస్తోంది.

NSD

**SHUKLA::ANJALI MP-II 18.12.2025**

**PM-OMAN**

Prime Minister Narendra Modi arrived in Muscat yesterday evening on a two-day visit to Oman in the last leg of his three-nation tour. He reached Oman after completing his successful visits to Jordan and Ethiopia. At the Muscat airport, Mr Modi was received by Oman’s Deputy Prime Minister for Defence Affairs, Sayyid Shihab bin Tarik Al Said. They had discussions on strengthening India-Oman cooperation in various fields and advancing the strategic partnership. The Prime Minister is visiting the friendly nation on the invitation of the Head of State of the Sultanate of Oman, Sultan Haitham bin Tarik. Today, a history will be created when India and Oman

will sign the Comprehensive Economic Partnership Agreement (CEPA), a Free Trade Agreement. It will be signed by Union Minister of Commerce and Industry, Piyush Goyal and his Oman counterpart Minister of Commerce, Industry and Investment Promotion, Qais Al Yousef in the presence of the Sultan of Oman and Prime Minister Modi. In a social media post, Mr Modi said, Oman is a land of enduring friendship and deep historical connections with India. He said this visit offers an opportunity to explore new avenues of collaboration and add fresh momentum to the partnership between the two countries. Our correspondent covering the Prime Minisetr's visit to Oman has filed this report:

**(CAPSULE - RAJESH BALI)**

***"After reaching at the hotel in Muscat, the Prime Minister was accorded a warm welcome by the members of India diaspora including children who presented various dances, like Omani Traditional Dance, Blend of Indian classical - Kuchipudi and Kathak, Rajasthan's Ghoomer, Karnataka's Folk Dance - Yakshana and others. The members of the Indian community both young and old, cheered Prime Minister Modi with 'Bharat Mata Ki Jai and 'Vande Mataram'.***

**(Cheering atmosphere sounds)**

**(Bytes of community members:)**

***During his two-day visit, besides meeting the Sultan of Oman at his palace, the Prime Minister will address business leaders from both countries at a business forum. He will also be interacting with students and members of the Indian community. Interestingly many Indian students in Oman also listens to the Prime Minister's 'Pariksha Pe Charcha' to distress themselves.***

**(Byte of a student:)**

***This visit is of great significance as it will further deepen ties with a longstanding and historical partner especially in the year when India and Oman are celebrating the 70th anniversary of the establishment of their diplomatic relations. This is Rajesh Bali for Akashvani News from Muscat, Oman."<>***

**RAJESH BALI/OMAN/MAIL/0417**

**SHUKLA MP-I 18.12.2025**

**JADHAV - WHO GLOBAL SUMMIT**

The second WHO Global Summit on Traditional Medicine began at

Bharat Mandapam in New Delhi yesterday. Addressing the event, Ayush Minister, Prataprao Jadhav, highlighted India's long-standing experience in traditional medicine and emphasised the importance of strengthening research, quality standards, and global cooperation. He noted that this collaboration, which began in 2016, represents a key milestone in advancing traditional medicine at the global level.

Mr Jadhav also underscored India's expanding international cooperation through education, research and capacity building, supported by scholarships, global collaborations and digital platforms such as the Ayush Grid.

**[ SB - Prataprao Jadhav ]**

Meanwhile, WHO Director-General Dr Tedros Adhanom Ghebreyesus reaffirmed the organization's commitment to uniting the wisdom of millennia with modern science and technology. Dr Tedros highlighted the importance of building bridges between science and tradition, and between knowledge and lived experience.

**[ SB - Dr Tedros Adhanom Ghebreyesus ]**

As a central feature of the Summit, an Ayush Expo is being organised to showcase India's Ayush systems including Ayurveda, Yoga, Unani, Siddha, Sowa-Rigpa, and Homoeopathy alongside traditional medicine practices from around the world. Dr Tedros noted that the World Health Assembly has adopted the WHO Global Traditional Medicine Strategy 2025-2034 and highlighted the establishment of the WHO Global Centre for Traditional Medicine in India to translate the strategy into action.

Significant scientific initiatives are expected to be announced at the Summit along with new global commitments aimed at promoting the safe, effective, and evidence-based use of traditional medicine worldwide. The theme of the summit is Restoring balance The science and practice of health and well-being.

**https://www.youtube.com/live/Z52rVMJLZrs?si=PoleoZl3XB1R7VKb**

CB/ISHANI/ADARSH/0400

**SHUKLA MP-I 18.12.2025**

**AYUSH SECRETARY- WHO SUMMIT**

AYUSH Secretary Vaidya Rajesh Kotecha said that around 25 health ministers from more than 100 WHO member countries are participating in the Second World Health Organization Global Summit on Traditional

Medicine. He said that Prime Minister Narendra Modi will attend the concluding session of the summit. Highlighting India's leadership role in the global promotion of traditional medicine, the secretary said that India has offered its expertise to partner countries in developing regulatory frameworks for traditional medicine, along with support in capacity building, education and research. He also informed that bilateral meetings are being held with around 16 countries as part of the summit. Mr Kotecha said that a country-to-country Memorandum of Understanding will be signed with Tanzania during the summit.

**BYTE- VAIDYA RAJESH KOTECHA**

**https://x.com/ians_india/status/2001299026361327995?s=20**

**CB/SAUMYA/0408**

**SANJIO EP-I 17.12.2025**

**VP- GURU TEGH BAHADUR**

Vice-President C. P. Radhakrishnan today described Guru Tegh Bahadur as a universal symbol of supreme sacrifice and moral courage. Mr Radhakrishnan said this while addressing an Interfaith Conclave to commemorate the 350th martyrdom anniversary of Guru Tegh Bahadur in New Delhi. He noted that the Sikh Guru always stood for justice and protected the persecuted. The Vice President further said that India is leading the world by offering solutions to complex global challenges. He added that the Prime Minister has given global voice to the Upanishadic ideal of Vasudhaiva Kutumbakam, which reflects the nation's civilizational wisdom.

**<><>ARZOO/PRIYA/1933HRS**

**SHUKLA::ANJALI MP-I 18.12.2025**

**JPC MEETING**

The meeting of the Joint Parliamentary Committee on One Nation One Election legislations was held under the Chairmanship of BJP MP P P Chaudhary in New Delhi yesterday. The Committee is examining the Constitution (One Hundred and Twenty-Ninth Amendment) Bill, 2024 and

the Union Territories Laws (Amendment) Bill, 2024. First Deputy Managing Director of the International Monetary Fund, Gita Gopinath and Member, Economic Advisory Council to the Prime Minister Sanjeev Sanyal also participated in the meeting and shared their views in this regard.

**Anand/MAIL/0547**

**SHUKLA MP-II 18.12.2025**

**MEN'S CRICKET**

In Men's Cricket, the fourth T20 International between India and South Africa was abandoned due to extreme fog at the Ekana Stadium in Lucknow last night. After conducting several inspections, the umpires decided to call off the match. As a result, India retain their 2-1 series lead. The hosts, led by Suryakumar Yadav will look to seal the series and take an 3-1 lead against the Proteas. The fifth and final match is scheduled to be held at the Narendra Modi Stadium in Ahmedabad tomorrow.

**SANYUKTA/NET/IANS/0510**

**TELANGANA PANCHAYAT ELECTIONS:**

In Telangana, the ruling Congress-supported candidates continued their winning streak in the third and final phase of Gram Panchayat elections for the posts of Sarpanch and ward members. The final phase recorded 85.77 per cent polling yesterday. Overall, the elections witnessed as many as 1204 sarpanch and 25 thousand 551 ward members getting elected unanimously while the State Election Commission notified a total of 12 thousand 728 Sarpanch posts and 1 lakh 12 thousand 242 Ward Member posts. The elections were held in three phases during this month. Barring stray incidents of clashes between ruling Congress and BRS cadre in some districts, polling was by and large peaceful. Altogether, the Congress-supported candidates won over 6 thousand Sarpanch posts followed by BRS supported nominees winning over 3 thousand posts and BJP-backed candidates clinched over 600 Sarpanch posts with Independents and others winning over 15 hundred.

**-----MSL**